

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# వార్త


## వైభవంగా కామాక్షితాయి ధ్వజఅవరోహణం



**బుచ్చి మే 20 ప్రబాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ధ్వజ అవరోహణం కార్యక్రమం జరిగింది. బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన సందర్భంగా ధ్వజఅవరోహణం కార్యక్రమం నిర్వహించారు. ధ్వజారోహణం రోజు కొడిముద్ద తిన్న భక్తులు తిరిగి ధ్వజఅవరోహణం రోజు కూడా కొడిముద్ద తింటే పరిపూర్ణమైన ఫలితం ఉంటుందని పెద్ద ఎత్తున కొడిముద్ద తినేందుకు తరలివచ్చా రు. అ ర్చకులు వారికి కొడిముద్దను అందజేశారు. ఈ కార్యక్ర మానికి ఉభయకర్తలుగా కొండా మల్లికార్జునరెడ్డి న్యాయవాది వ్యవహారించారు. అలకలతోపు కార్యక్రమానికి శ్రీశైలం కృష్ణమూర్తిశర్మబ-హైమావతి వ్యవహారించారు. కార్య క్రమాలను ఆలయ చైర్మన్ పుట్టా సుబ్ర మ ణ్యం నాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వ ర్లు, ట్రస్టుబోర్డు మెంబర్లు తిరువాయిపాటి నందకుమార్ , గుమ్మా రఘురామయ్య, తిరుమూరు సుప్రజ, బట్టేపాటి విజయమ్మ, ఆమూలరు విమల, గుంటూరు కామేశ్వరీ, కాగొల్లు పద్మ, ముంగర శివకుమార్, శ్రీశైలం శశిశేఖర్‌శర్మ పర్యవేక్షిస్తున్నారు , ద్వజా అవరోహణం ముందుగా స్వామి వారు అలకలతోపు కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. శ్రీకామాక్షితల్లి అలిగి వెళ్లి పోగా శ్రీమల్లికార్జునస్వామి వారు ఆతల్లి వద్దకు వెళ్లి ఆమెను బుజ్జగించి ప్రసన్నం చేసుకొని తిరిగి ఆలయానికి చేరుకునే కార్యక్రమాన్ని చూసి భక్తులు పరవశించారు.

**వైభవంగా అశ్వవాహనం ఉత్సవం** శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి అశ్వవాహనోత్సవం వైభవంగా జరిగింది. అమ్మవారు భక్తులకు అశ్వవాహనంపైన భక్తులు దర్శనమిచ్చారు. భక్తులు పరవశించి నైవేద్యాలు అందజేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. చిక్కుడు వెంకటకామేశ్వర ప్రసాద్ ఉభయకర్తగా వ్యవహారించారు.

**ఏకాంతసేవలో శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి** శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా అమ్మవారికి స్వామి వారికి ఏకాంతసేవ ఉత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు .ఏకాంతసేవలో స్వామి వారిని అమ్మవారిని దర్శించుకొని భక్తులు పరవశించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కీర్తిశేషులు దుద్దుకూరి పురుషోత్తం స్పెసిఫిక్ ఎండోమెంట్, వారు వ్యవహారించారు. ఈకార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పుష్పాలంకరణ కార్యక్రమాన్ని అత్యంత కన్నుల పండుగగా నిర్వహించారు. ఉభయకర్తలుగా దర్శి సుబ్బారావు వింజమూరు వారు వ్యవహారించారు.

## కోనలో వైభవంగా పెంచలస్వామి కళ్యాణ మహోత్సవం



**పెంచలకో(రాపూరు),మే20ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల అనంతరం వచ్చిన రెండవ శనివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు కోనకుచేరుకోని స్వామి వారి దర్శనానికి భారుల తీరారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తుల గోవింద నామస్మరణలతో కోన మారుమోగిపోయింది. ఈ సందర్భంగా తెల్లవారుజామున స్వామి వారి ములవిరాట్‌కు అభిషేకం, గోపూజ, స్వామి వారికి పూలంగి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి కళ్యాణ మండపంలో స్వామి వారికి ఉభయదేవేరులతోవేదమంత్రోచ్ఛరణల మధ్య వేదపండితులు కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి అమ్మవార్లనుతిరుచ్చిపై వుంచి కోనలో తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు సహస్ర దీపాలాంకరణ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తునవచ్చిన భక్తులకు కావలసిన బోజన వసతి ఏర్పాట్లను ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

## సిఇఐఆర్ ఫోర్టల్ సాంకేతి పరిజ్ఞానం ద్వారా మోబైల్ రికవరీ



నెల్లూరు(క్రైం), మే20ప్రభాతవార్త మోబైల్ ఫోన్ పోగోట్టుకున్న భాదితునికి మొదటి సారిగి సిఇఐఆర్ ఫోర్టల్ ద్వారా ఫిర్యాదు అంది వెంటనే తక్కువవ్యవధిలో చేధించి పోగోట్టుకున్న ఫోన్‌ను శనివారం భాదితునికి జిల్లా ఏస్పీ తిరుమళేశ్వర రెడ్డి ఆందజేశారు. కేంద్ర ప్రభుత్వ పౌర కేంద్రికృత విధానం అమలులో బాగంగా టెలికమ్యూనికేషన్ మంత్రిత్వశాఖ ద్వారా ప్రవేశపెట్టిన సిఇఐఆర్(సెంట్రల్ ఎక్యూప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) ఫోర్టల్ ద్వారా దోంగలించబడిన, పోగోట్టుకున్న మోబైల్ ఫోన్‌లనుసాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అందించడమే ఈ సిఇఐఆర్ ఉద్దేశమని ఏస్పీ తెలిపారు. నెల్లూరు నగరం కోటమిట్టకుచెందిన డాక్టర్ ఎస్‌కె షపి అనసే భాదితుడు సిఇఐఆర్ ఫోర్టల్ నందు మోబైల్ పోయిందని ఫిర్యాదు చేశాడన్నారు. ఫిర్యాదు స్వీకరించిన వెంటనే జిల్లా పోలీసు యంత్రంగా ఏస్పీ ఆధ్వర్యంలో సైబర్ బృందం సహకారంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సంతపేట పోలీసుల ద్వారా సదరు మోబైల్‌ను రికవరీ చేయడం జరిగిందన్నారు. ఈమేరకు మోబైల్‌పోగోట్టుకున్న భాదితునికి సమాచారం అందించి పోగోట్టుకున్న ఫోన్‌ను జిల్లా ఏస్పీ తిరుమళేశ్వర రెడ్డి చేతుల మీదుగాభాదితునికి ఆందజేశారు. దీంతో మోబైల్ ఫోన్ ను తనకు అప్పగించిన జిల్లా ఏస్పీకి, ఇతర పోలీసు సిబ్బందికి భాదితుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మోబైల్ ఆందజేతలో అడిషనల్ ఏస్పీ హిమవతి పలువురు పోలీసు సిబ్బంది వున్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

**నెల్లూరు మే 20, ప్రభాతవార్త-వైద్యం** స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం. పెంచలయ్య హెచ్చరించారు. శనివారం స్థానిక సంతపేటలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పీసీఅండ్ పీఎన్‌డీటీ యాక్ట్‌పై జిల్లాస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ పెంచలయ్య మాట్లాడుతూ అధికారుల స్కానింగ్ సెంటర్లపై తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. స్కానింగ్ సెంటర్ల వారి మీద నిఘా ఉంచామన్నారు. అందువల్ల ఎట్టి పరిస్థితుల్లో లింగ నిర్ధారణ చేయరాదన్నారు. తక్కువ లింగ నిష్పత్తి గల మండలాల్లో మగ బిడ్డ అయినా, ఆడబిడ్డ అయినా సమానమనే అవగాహన ప్రజల్లో కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి సలహా కమిటీ సభ్యులు డాక్టర్ గీతాలక్ష్మి, డాక్టర్ పద్మజ, డాక్టర్ సుల్తానా, జిల్లా పౌరసమాచార సంబంధాల శాఖాధికారి సదారావు, లీగల్ కన్సెల్టెంట్ మున్వర్‌సుల్తాన, ఎన్‌జీవో నేత కుసుమకుమారి, రూప, డెమో అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ట్రాఫిక్ నియంత్రణను పరిశీలిస్తున్న అధికారులు



ఆత్మకూరు, మే20ప్రభాతవార్త: ఆత్మకూరు పట్టణంలో ప్రధాన ట్రాఫిక్ సమస్యగా ఉన్న సోమశిల రోడ్డు ప్రాంతాన్ని ఆత్మకూరు డియస్పీ కోటారెడ్డి , మున్సిపల్ కమీషనర్ నాగేశ్వరరావ్ , స్థానిక ఎస్ఐ శివశంకర్‌రావ్, మున్సిపల్‌శాఖ అధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా ఇక్కడ సమీపలో ఉన్న షాపుల యజమానులకు వారి షాపుల ఎదుట ఎటువంటి బోర్డులు కానీ, వాహనాలు కానీ ఉంచరాదనిసూచించారు. ఆక్రమిత ప్రాంతాలను త్వరలో తొలగిస్తామని ఈసందర్భంగా కమీషనర్ నాగేశ్వరరావ్ తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు అడ్డంకులు కల్పిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని డియస్పీ కోటారెడ్డి హెచ్చరించారు.

## నుడా చైర్మన్‌తో పుడా చైర్మన్ మర్యాదపూర్వక భేటీ



**నెల్లూరు కార్పొరేషన్, మే20, ప్రభాతవార్త** పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ(పుడా) చైర్మన్ మిట్టపల్లి రమేష్ నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అధారి టీ(నుడా) చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్‌ను శనివారం నుడా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశా రు. నుడా కార్యాలయంలో జరిగిన భేటీలో ఇరువురు పలు అంశాలపై సుధీర్ఘంగా చర్చించుకున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు నెల్లూరుకు విచ్చేసిన మెట్టపల్లి రమేష్‌ను ముక్కాల ద్వారకానాథ్ సన్మానించారు.

# జిల్లా ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం



**నెల్లూరు అర్బన్, మే20, ప్రభాతవార్త** ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాను అన్ని రంగాల్లో మొదటిస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జిల్లా ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయాశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్, శాసనమండలి సభ్యులు మేరుగ మురళీధర్, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, గూడూరు శాసనసభ్యులు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ గౌరవ జడ్పిటిసి సభ్యులు, ఎంపిపిలు, మండలస్థాయి అధికారులను సమన్వయ పర్చుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిరుపేద, బడుగు, బలహీన వర్గాలకు చేరేలా కృషి చేస్తూ జిల్లాను ప్రగతి బాటలో ముందజలో నిలిపేందుకు సహాయసహకారాలు అందించవలసిందిగా కోరారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల పురోగతిలో జిల్లా మొదటి స్థానంలో ఉండటం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ, జిల్లా గృహనిర్మాణ సంస్థ, జలవనరుల శాఖ వాటి అనుబంధశాఖలు, రహదారులు మరియు భవనాల శాఖ, విద్యుత్‌శాఖ తదితర శాఖలకు సంబంధించిన అజెండా అంశాలపై శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, జడ్పిటిసి, ఎంపిపి సభ్యులు అనేక సమస్యలనుప్రస్తావించడం జరిగింది. జిల్లాలో ఎక్కడైతే మొక్కజొన్న పంట కొనుగోలు చేయాల్సి ఉందో అక్కడ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పంటను కొనుగోలు చేయాల్సిందింగా మార్క్ఫెడ్ వారిని ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. ప్రోటోకాల్ విషయంలో అధికారులు ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ ఈ సమావేశంలో గౌరవ సభ్యులు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుం దని, జిల్లాలో జలజీవన్ మిషన్ ద్వారా చేపట్టిన మంచినీటి పథకాలుత్వరలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందరికీ ఇళ్లు కార్యక్రమం ద్వారా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసినట్లు ఇళ్ల నిర్మాణాల పురోగతిలో రాష్ట్రంలో జిల్లా మొదటిస్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. వివిధ ప్రభుత్వ ప్రాధాన్యతా భవనా నిర్మాణాల పనులు జిల్లాలో ముమ్మరంగా జరుగుచున్నవని, ఈ నిర్మాణ పనులకు ఇసుకను లబ్ధిదారులు ఉదారంగా తోలుకునే విధంగా అధికారులకు ఆదేశాలు ఆదేశాలు ఇవ్వాలని, అలాగే వాకాడు వద్ద నిర్మించిన స్వర్ణముఖి బ్యారేజీకి ఇప్పటివరకు నీటి కేటాయింపు జరగలేదని, ఈ బ్యారేజికి వాటర్ కేటాయింపు జరగలేదని, బ్యారేజికి వాటర్ కేటాయింపు చర్యలు తీసుకోవాలని, అలాగే మండలాల్లో జరు మండల సర్వసభ్య సమావేశాల్లో ప్రజాప్రతినిధులకు సంబంధించి అధికారులు ప్రోటోకాల్ సక్రమంగా అమలు చేయడం లేదని గూడూరు శాసనసభ్యులు వరప్రసాద్, మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. తొలుత సమావేశానికి ముందు రాపూరు ఎంపిపి సభ్యులు చెన్ను బాలకృష్ణారెడ్డి, అకాల మరణ సందర్భంగా వారి పవిత్ర శాంతిచేకూరాలని రెండు నిమిషాల పాటు అందరూ మౌనం పాటించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, తిరుపతి జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# 2023 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

-జిల్లాలో పార్టీ బలోపేతానికి సమీష్టిగా కృషిచేయండి
-ఈనెల చివరలో జిల్లాలో నాగబాబు పర్యటన
-త్వరలో జిల్లాలో నూతన కార్యాలయం ఏర్పాటుకు సన్నాహం
-జిల్లా నాయకులకు జనసేనాని "పవన్" దిశా నిర్దేశం



**నెల్లూరు, మే20 ప్రభాతవార్త-విద్య** రానున్న ఎన్నికలు రాష్ట్రాబివృద్ధికి ఎంతో కీలకమని, 2023 ఎన్నికల్లో జిల్లాలో పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు విధులు నిర్వహించాలని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జిల్లా నాయకులకు దిశానిర్దేశం చేశారు. శనివారం పవన్‌కళ్యాణ్ హైదరాబాద్‌లో నెలూరు జిల్లా జనసేన ముఖ్య నాయకులతో పాటూ చిరంజీవి యువత నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేనాని మాట్లాడుతు నెల్లూరు నగరం, జిల్లాపై తనకు ప్రత్యేకమైన అబిమానం ఉందని ఎట్టి పరిస్థితుల్లో జిల్లాలో పార్టీని బలోపేతం చేసి తీరతామన్నారు. ఇందుకోసం విబేదాలను పక్కనపెట్టి అందరూ ఏకతాటిపై వచ్చి కృషి చేయ్యాలని సూచించారు. ఇన నుండి నెల్లూరు జిలాపై ప్రత్యేక దృష్టిపెట్టనున్నామని, ఈనెల చివరి వారంలో తమ పార్టీ రాష్ట్ర నాయకులు కొణిదల నాగబాబు జిల్లాలో పర్యటించనున్నారన్నారు. మండల నాయకుల నుండి నగర, జిల్లా కమిటీల నాయకులతో ఆయన సమావేశాలు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణలను ప్రకటించనున్నారనాన్నరు. జిల్లా చిరంజీవి యువత నాయకులు కూడా పార్టీలో భాగమేనని, పార్టీ కోసం శక్తి వంచన లేకుండా కలిసి పోరాడాలని కోరారు. జిల్లాలో ఏఏ నాయకులు ఏమేమి పనులు చేస్తున్నారో, పార్టీకోసం నిబద్ధతగా ఎవరు పనిచేస్తున్నారో ఎప్పటి కప్పుడుసమాచారం తనకు అందుతుదని, పార్టీ నియమాలను మీరితే ఎవ్వరిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. పార్టీని మరింత బలోపేతం చేయటంలో భాగంగా రాజమహేంద్రవరం తరహాలో నగరంలో త్వరలో పార్టీ నూతన కార్యాలయం ఏర్పాటుచేసేందుకు అనువైన స్థలాలను పరిశీలించాలని, అన్నీ కుదిరితే మరో రెండు మూడు నెలలోనే నూతన కార్యాలయాన్ని ప్రారంబించేందుకు సన్నాహాలు చేయ్యాలన్నారు. చిన్ని చిన్న కలహాలను వదిలి అందరూ సమీష్టిగా పని చేయ్యాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అధికార పార్టీ అన్యాయాలను, అక్రమాలను , అసమర్థతతను ఎప్పటి కప్పుడు ఎండగడుతూ ప్రజలను చైతన్య వంతులను చేస్తూ పోరాటాలు సాగిస్తూ ఉండాలన్నా రు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత నాయకులు ఏటూరి రవికుమార్, కృష్ణారెడ్డి, సురేష్, హరిరెడ్డి, జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, శిరీష, గనుకుల కిషోర్, షేక్.ఆలియా, విజయలక్ష్మీ, నలిశెట్టి శ్రీధర్, సర్వేపల్లి, సూళ్లూరుపేట ప్రాంతాలకు చెందిన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా, నగర అధ్యక్షుల గైర్హాజరు:** శనివారం జిల్లా జనసేన పార్టీ ముఖ్యనేతలతో ఆపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ నిర్వహించిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెన్నారెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబులు గైర్హాజరైయ్యారు. ముఖ్యనేతల సమావేశంలో తమ వారికి ప్రాధాన్యత కల్పించలేదనే అంశంపై వారు కొంత అసహనానికి గురైనట్లు సమాచారం. దీని కారణంగానే జిల్లా, నగర అధ్యక్షులు సమావేశానికి హాజరు కాలేదని తెలుస్తోంది.

# దేశ చరిత్రలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శం



మనుబోలు, మే20, ప్రభాతవార్తః75ఏళ్ళ భారతదేశ చరిత్రలో సచివాలయ వ్యవస్థతీసుకువచ్చి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శమని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ ఫుడ్‌ప్రాసెసింగ్ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి కితాబిచ్చారు. మండలంలోని అక్కంపేట గ్రామంలో శనివారం సాయంత్రం గడప, గడపకు ప్రభుత్వ కార్యక్రమానికి మంత్రి విచ్చేసి వై.ఎస్.ఆర్ హెల్త్‌క్లినిక్‌ను ప్రారంభించి అక్కడ కిరణ్‌కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి ప్రసంగించారు. అన్ని రంగాల అభివృద్ధికి సి.యం చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. కరోన సమయం లో సైతం రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి పదంలో నడిపారని అన్నారు. కిడ్ని వ్యాధిగ్రస్తులకు సైతం 10వేలరూపాయలిచ్చిన మహనీయుడని కాకాణి పేర్కొన్నారు. ఒక్క అక్కంపేట గ్రామంలోనే మాజీ సర్పంచ్ నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో 5కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో గడప, గడపకు ప్రభుత్వ కార్యక్రమం ముగింపుదశకు వచ్చిందని ఇంతవరకు 66సచివాలయాల భవనాల నిర్మాణాలు పూర్తయ్యాయని కేవలం 3మాత్రమే మిగిలివున్నాయని చెప్పారు. కిరణ్‌కుమార్‌రెడ్డి లాంటి నాయకుడు ప్రతిగ్రామానికివుండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈసందర్భంగ సభలో మొదటిసారిగ హైస్కూలు స్తాపించి ఉత్తీర్ణులైన ఓజిలి అర్షిత, ఎస్.కె ఇస్మాయిల్, గాయత్రిలకు మంత్రి చేతులమీదుగ నగదు బహుమతి అందించారు. ముందుగ ఆగ్రామ మాజీసర్పంచ్ వై.సి.పి నాయకుడు కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతు సర్వేపల్లి నియోజకవర్గానికి రెండుసార్లు ఎం.ఎల్.ఎ ఆయి కాకాణి గోవర్ధనరెడ్డి మంత్రి కావడం మన అదృష్టమని అన్నారు. ఆయనద్వారానే గ్రామంలో అభివృద్ధి చేసుకోగలిగా మని చెప్పారు. గ్రామంలోకి రాగానే కాకాణికి ఘనస్వాగతం లభించిం ది. అనంతరం వై.ఎస్.ఆర్ హెల్త్‌క్లినిక్‌ను మంత్రి ప్రారంభించారు. వై.ఎస్.ఆర్ యంత్రసేవాపదకం కింద ఓరైతుకు ట్రాక్టర్‌ను అందజేశారు. అలాగే అక్కడే మంత్రిచేతులమీదుగ మొక్కను నాటారు. ఈకార్యక్రమంలో ఎం.పి.పి గుండాల వజ్రమ్మ, రాష్ట్ర నెట్‌కాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, సీనియర్ వై.సి.పినేత చిట్టమూరు అజయ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ నారపరెడ్డి జాంబవతమ్మ, మన్నెమాల సాయిమో హన్‌రెడ్డి అంబటి శ్రీనివాసులరెడ్డి, కొండూరు రామచంద్రారెడ్డి, ముంగర రవీంద్రరెడ్డి, దండు గిరిధర్‌రెడ్డి , అమర్‌రెడ్డి, హరిబాబురెడ్డి, నేతలు ఎందోటి బాస్కర్‌రెడ్డి, చల్లా నవకోటి, మరిపూరు మోహన్‌నాయుడు ,కూరపాటి మోహన్, వెంకటరమణయ్య, డి.ఇ సూర్యచంద్రశేఖర్, ఎం.పి.డి.ఒ గండవరం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గడప, గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో మంత్రి అనేక కుటుంబాలను దర్శించారు. కిరణ్ సమక్షంలో మంత్రికి పూలమాలలు వేయడం, హారతులు పట్టడం, గ్రామంలో గడప, గడపకు ప్రభుత్వ కార్యక్రమం రాత్రి పొద్దుపోయేవరకు నిర్వహించారు.

## నెల్లూరు పోలీసుల సేలు అభినందనీయం

**నెల్లూరు(క్రైం), మే20ప్రభాతవార్త** ఇటీవల జిల్లాలో ఆర్ధరాత్రి వేళ జరిగిన రెండు హైవే దోపిడీ సంఘటలను చేధించిన పోలీసుల సేవలు అభినందనీయమనిపలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఆర్ధరాత్రి పూట లారీలను అపహరించుటే లక్ష్యంగా చేసుకోని దుండగులు లారీ డ్రైవర్‌నుకోట్టి చంపుతామని బెదిరించి రెండు లారీలను దోపిడీ చేయగా గంటల వ్యవధిలోనే ఈ కేసులను చేధించి భాధితులకులారీలను, సరకులు ఆందేశారు. వెంకటాచలం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక సంఘటన, కావలి రూరల్ పరిధిలో ఒకసంఘటన జరగగా కేసులు చేధించుటలో కీలక పాత్ర పోషించిన అధికారులు, సిబ్బంది యోగక్షేమాలను అడిగిఅభినందించి జిల్లా ఎస్పీ తిరుమళేశ్వర రెడ్డి. ఈ సందర్భంగా తమ ప్రాణాలు కాపాడి లక్షల విలువైన సరకు అప్పగించిన పోలీసులకు భాదితులు ఆనంద బాష్పాలతో కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పోలీసుల సేవలు వెలకట్టలేనివనిజిల్లా ఏస్పీ డాక్టర్ తిరుమళేశ్వర రెడ్డికి ధన్యవదాలు తెలిపిన భాదితులు. మొదటి సంఘటనలో త్రివేంద్రం నుండి అస్సాంవెలుతున్న లారీని ఆర్ధరాత్రి వెల చెముడుగుంట వద్ద దుండగలు అడ్డగించి డ్రైవర్‌ను చంపుతామని బెదిరించి లారీని ఎత్తుకెళ్ళారు. డ్రైవర్ దినేష్ చంద్ర జరిగిన విషయాన్ని 112 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయగా యస్‌పిఆదేశాల మేరకు వెంకటాచలం పోలీసు సిబ్బంది, గుడ్లూరు సిఐ, హైవే మోబైల్స్ 2,3,6 సిబ్బందిని అప్రమత్తం చేసిఆపహరణకు గురైన లారీని స్వాదిన పరచుకోని కేసు నమొదు చేసి భాదితునకి లారి, సరకును అప్పగించారు. రెండవసంఘటనలో మాచర్ల నుండి నెల్లూరు వస్తున్న లారీని కావలికి సమీపంలోని గౌరవరం వద్ద బైకులతో వెంబడించి, లారీని అడ్డగించి డ్రైవర్‌ను కోట్టి రారీని తీసుకెల్లారు. సమాచారం అందుకున్న 112 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసిపిర్యాదు చేయగా యస్‌పి ఆదేశాల మేరకు కంట్రోల్ రూమ్ ఎస్ఐ, కోడవలూరు ఎన్‌ఆర్‌ఓ, వారి సిబ్బందిని అప్రమత్తం చేసిఆపహరణకు గురైన లారీని రాజుపాళెం వద్ద గంటలోపే పట్టుకోని భాదితులకు లారీనీ, సరకును అప్పగించారు. కేసుకావలి రూరల్ స్టేషన్ నందు నమొదు చేశారు. ఈ రెండు సంఘనలు ఫిర్యాదు అందుకున్న గంటల వ్యవధిలోనే కేసునుచేధించిన సంబందింత స్టేషన్‌ల పోలీసు సిబ్బందిని ఏస్పీ తిరుమళేశ్వర రెడ్డి అభినందించారు. ఇలాంటీ సంఘటనలుపునరావృత్తం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఏస్పీ హెచ్చరించారు. ఘటనలకు కారణమైన ముద్దాయిలకుచట్టపరంగా కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఏస్పీ ఆదేశాలు జారీ చేశారు.

## పర్యావరణ పరిరక్షణకు ఆదాని కృష్ణపట్నం పోర్టు కృషి



ముత్తుకూరు, మే20, ప్రభాతవార్త పర్యావరణ పరిరక్షణ కోసం ఆదాని కృష్ణపట్నం పోర్టు కృషి చేస్తుందని జిల్లా పర్యావరణ శాఖ ఇంజనీర్ రాజశేఖర్ తెలిపారు. శనివారం ఉదయం కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు కార్మికులచే కృష్ణపట్నం సముద్రతీరంలో వ్యర్థాలను తొలగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పర్యావరణ శాఖ, అటవీశాఖ, ఆదాని కృష్ణపట్నం పోర్టు సహకారంతో బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని 500మందితో నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వఆదేశాల మేరకు స్వచ్ఛసాగర్-సురక్షసాగర్ నినాదంతో కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు, కార్మికులు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రతిజ్ఞ చేశారు. పోర్టు ఉద్యోగులు ఉత్సాహంగా సముద్రతీరంలోని వ్యర్థాలను ముఖ్యంగా మహిళా ఉద్యోగులు ఉత్సాహంగాఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సెక్షన్ అధికారి జేవిఆర్ ప్రసాద్, సుధ, పోర్ట్ డ్రైకార్గో హెడ్ మనిష్‌దావే, పోర్టు సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కరన్, అడ్మిన్ ఏజీఎం గంగాసతీష్, పోర్టు ఎన్విరాన్మెంట్ ఏజీఎం విజయ్, ఫైనాన్స్ హెడ్ గుడివాడ శ్రీకాంత్, హెచ్ ఆర్‌డీజీఎం సిహెచ్ శ్రీనివాస్, ఈహెచ్‌ఎస్ ఏజీఎం వేణుగోపాల్‌రెడ్డి, మనోహర్‌బాబు, రామానంద యాదవ్, అపర్ణ, కనకలక్ష్మీ, శ్రీనివాసులు, రాజేష్‌యాదవ్, వివిధ విభాగాల హెచ్ఓడీలు ఉద్యోగులు పాల్గొన్నారు.

# హైవే దోపిడీ దొంగను ఛేదించి పట్టుకున్న పోలీసులు



కావలి, మే 20 ప్రభాతవార్త హైవే దోపిడీ దొంగను గంటలో ఛేదించి పోలీసులు పట్టుకున్నట్లు కావలి డ ఎస్పీ వెంకట రమణ తెలిపారు. కావలి రూరల్ స ర్కిల్ కార్యాలయ ఆవరణలో శనివారం రాత్రి ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఆయన మా ట్లాడారు. దోపిడీ దొంగను అరెస్ట్ చేసి 30 లక్షల రూపాయల విలువ కల్గిన లారీ, రెండు లక్షల రూ పాయల ఖరీదైన సిమెంటు, 3 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బాధితుడి నుంచి సమాచారం అందుకున్న గంటలో జిల్లాలోని పోలీసులు అలెర్ట్ అయి దోపిడీ దొంగను పట్టు కోవ డం పట్ల పోలీసుల పనితీరు ఎలా వుందో తెలు సుకోవాలన్నారు. పోలీసులు స్పందించకపోతే దోపిడీ దొంగల చేతుల్లో డ్రైవర్ హత్యకు గురయ్యేవాడని డిఎస్పీ తెలిపారు. ఈ సంఘటన కావలి మండలం గౌరవరం దాబా హోటళ్ల సమీపంలో జరిగింద న్నా రు. తెలంగాణా రాష్ట్రం సూర్యాపేట జిల్లా నరసిం హగూడెం గ్రామస్తుడు గొల్లపూడి రామోజి కెసిపి సి మెంట్ ఫ్యాక్టరీ లారీలకు డ్రైవర్‌గా పనిచేస్తున్నా డ న్నారు. ఈ డ్రైవర్ ఈ నెల 19వ తేది ఉదయం గుంటూరు జిల్లా మాచర్ల వద్ద గల కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ నుండి సిమెంటును లారీకి లోడు చేశార న్నారు. మరో లారీ డ్రైవర్ అన్వర్ సిమెంట్ లోడుతో బయలుదేరాడన్నారు. ఈ రెండు లారీల డ్రైవర్లు సరుకును నెల్లూరు పట్టణంలో దించేందుకు వెళ్తుం డగా మార్గమధ్యంలో శనివారం తెల్లవారుజామున కావలి మండలం గౌరవరం దాబా హోటళ్ల దాటి కొద్దిదూరం వెళ్లారన్నారు. డ్రైవర్ రామోజి లారీకి వెనుక వైపు నుండి గుర్తు తెలియని ముగ్గురు వ్య క్తులు మోటార్‌బైక్‌పై లారీని ఓవర్‌టెక్ చేసి రోడ్డుకు అడ్డంగా పెట్టారన్నారు. ఇద్దరు వ్యక్తులు బలవం తంగా లారీ క్యాబిన్‌లోకి జొరబడి కత్తిని చూపిస్తూ డ్రైవర్‌ని చంపుతానని బెదిరించారన్నారు. దుర్భా షలాడారన్నారు. డబ్బులు ఎంత వున్నాయో ఇవ్వా లని బెదిరించారన్నారు. డబ్బులు లేవని డ్రైవర్ బ్రతి మిలాడినా వినకుండా డ్రైవర్‌ని గాయపరిచి జేబులో వున్న మూడు వేల రూపాయలు దోచు కున్నారన్నారు. డ్రైవర్‌ని తప్పించి లారీని దొంగి లిం చుకొని వెళ్లారన్నారు. ఆ సమయంలో మరో లారీ డ్రైవర్ అన్వర్ బాధితుడు రామోజికి ఫోన్ చేయడం జరిగిన విషయాన్ని చెప్పడం జరిగిందన్నారు. స్పందించిన లారీ డ్రైవర్ అన్వర్ 112కు ఫోన్ చేసి దోపిడీ దొంగల వివరాలు చెప్పాడన్నారు. వెంటనే నె ల్లూరు కంట్రోల్ రూమ్ పోలీస్ సిబ్బంది జిల్లాలోని అన్ని హైవే పోలీస్ స్టేషన్లను అలెర్ట్ చేశారన్నారు. దీంతో హైవే మొబైల్ 3 సిబ్బంది కొడవలూరు పో లీస్ స్టేషన్ నైట్ రౌండ్ ఆఫీసర్ రాజుపాళెం వద్దకు వెళ్లారన్నారు. దొంగిలించుకొని పారిపోతున్న దుం డగుల లారీని వెంబడించి అందులో వున్న ము ద్దాయిని పోలీసులు చుట్టుముట్టి పట్టుకున్నార న్నా రు. మరో ఇద్దరు ముద్దాయిలు పరారయ్యారన్నారు. కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ముత్తుకూరు బిసి కాలనీకి చెందిన షేక్ ముస్తఫాను అరెస్ట్ చేసి వివరాలు సేకరించడం జరిగిందన్నారు. ఈ వ్యక్తిపై కిడ్నాప్, రేప్ తదితర కేసులు వున్నాయన్నారు. పరారులో వున్న ఇద్దరిని పట్టుకుంటామన్నారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ రాజేష్, రూరల్ ఎస్ఐ వెంకట్రావులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల ఆర్భాటాలకు పోకుండా పేదల్ని ఆదుకోవాలి



కావలి, మే 20 ప్రభాతవార్త జన్మదిన, తదితర వేడుకలకు ఆర్భాటాలకు పోయి వృధా ఖర్చు పెట్టకుండా పేదలకు ఆకలి తీర్చే కార్యక్రమాలు చేపట్టాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. శనివారం కావలి పట్టణ ఆర్టీసి బస్టాండ్ వద్ద టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర మనవడు అద్వజ్ చౌదరి 7వ జన్మదినాన్ని పురస్కరించుకొని పేదలకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి ముఖ్యఅతిధిగా పాల్గొని పేదలకు బిర్యానీ ప్యాకెట్లు అందజేసి మాట్లాడారు. మన్నవ మనవడు అద్వజ్ అమెరికాలో వుంటున్నాడన్నారు. ఆయన జన్మదినానికి కావలిలో పేదలకు బిర్యానీ ప్యాకెట్లు అందజేసి పేదల ఆకలితీర్చడం ఎంతైనా అభినందనీయమన్నారు. అద్వజ్ చౌదరి నిండు నిరూళ్లు ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో వుండాలని మాలేపాటి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆత్మకూరి నాగరాజు, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ మస్తాన్, టిడిపి నేతలు మంచాల ప్రసాద్, పోతుగంటి శ్రీకాంత్, మైనంపాటి జగదీష్, సూరిశెట్టి రామకృష్ణ, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆత్మకూరి జన్మదిన వేడుకలు



కావలి, మే 20 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆత్మకూరి నాగరాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కావలి పట్టణంలోని ట్రంకురోడ్డులో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో నా గరాజును మాలేపాటి, టిడిపి నేతలు దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి జిల్లా ఉపా ధ్యక్షులు మన్నవ రవిచంద్ర, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ మస్తాన్, టిడిపి నేతలు మంచాల ప్రసాద్, పోతుగంటి శ్రీకాంత్, మైనంపాటి జగదీష్, సూరిశెట్టి రామకృష్ణ, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ళ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి



కావలి, మే 20 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాకరంగా చేపట్టిన జగనన్న ఇళ్ల నిర్మాణాల్ని త్వరితగతిన పూర్తి చేయాలని కావలి ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశించారు. కావలి మున్సిపల్ కమిషనర్ ఛాంబర్‌లో శనివారం సాయంత్రం సంబంధిత అధికారుల, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలలో జాప్యం జరుగుతుందన్నారు. లబ్దిదారులకు బ్యాంకుల ద్వారా మంజూరు చేసిన నగదును త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళలో భాగంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలు, టిడ్కోలు, జగనన్న తోడు, ప్రధానమంత్రి స్వనిధి, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన పథకాలను లబ్దిదారులకు వర్తింపజేయాలన్నారు. లక్ష్యాల్ని అధిగమించకపోతే చర్యలు తప్పవన్నారు. ఈ సమీక్షా సమావేశంలో హౌసింగ్ డిఇ వరప్రసాద్, మెప్మా సిబ్బంది, పట్టణంలోని బ్యాంకర్లు పాల్గొన్నారు.

## ఆముదాలదిన్నెలో ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



కావలి రూరల్, మే 20 ప్రభాతవార్త కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నె గ్రామంలో శనివారం గ్రామ జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో ప్రముఖ నటులు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు ఘ నంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పా ల్గొని కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌ను ఒకరికొకరు తినిపించుకున్నారు. కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఉప్పాల వెంకట్రావుగౌడ్, ముఖ్యనాయకులు అరగల రాములు, మంచాల ప్రసాద్, ఉప్పాల మాలకొండయ్య, నారాయణ, అహ్మద్, రఫి, దినేష్, తిరుపతిస్వామి, మస్తాన్, పెనుబాపల వెంకటేశ్వర్లు, నాసిన ప్రసాద్, కళ్యాణ్, సింహాద్రి, మాలకొండయ్య, అజయ్, చక్రపాణి, కొమరం ప్రసాదు, మధు, పవన్, చందు, మోర్ల శ్రీనివాసులు, ఉప్పాల మురళి, దేవికుమార్, శెట్టి నాగరాజు, వెంకటేశ్వర్లు, అధిక సంఖ్యలో యువత, నందమూరి వంశాభిమానులు పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీయార్ జన్మదిన వేడుకలు




వలేటివారిపాలెం మే 20 , ప్రభాతవార్త మండలంలోని వలేటివారిపాలెంలో శనివారం ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్టీయార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వలేటివారిపాలెం తెదేపా ఆధ్వర్యంలో బస్టాండు సెంటర్‌లో గల ఎన్టీయార్ విగ్రహానికి పూలమాలవేసినివాళులు అర్పించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీయార్ గొప్పతనాన్ని పలువురు వివరించారు. గ్రామ తెదేపా అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, సీనియర్ నేతలు గుత్తా కొండయ్య, సాధు చెన్నకేశవులు, రూపినేని వెంకటేశ్వర్లు, దిలీప్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఒక్కరి కృషితో ఈ స్థాయికి రాలేదు



నెల్లూరు సిటీ, మే20, ప్రభాతవార్త ఏ ఒక్కరి కృషి కారణంగా తాను ఈ స్థాయికి రాలేదని అందరి ఆశీస్సులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అండదం డలతో ఈ స్థాయికి వచ్చానని మాజీమంత్రి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ తెలిపా రు. నెల్లూరునగరంలోని 43వ డివిజన్ జెండావీధి, య హాలీవీధులలో రూ.65లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సిసిరోడ్ల పనులకు శాసనసభ్యులు అనిల్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర నియోజకవర్గంలో దాదాపు 100కోట్లకు సంబంధించిన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మరో నెల రోజుల్లో ప్రజలకు అన్ని వివరాలు తెలియజేస్తామన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న తనను బాధ్యడిని చేయడంపై మండిపడ్డారు. ఇప్పటివరకు ఎంతో సహనంగా భరించానని తనను అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తే వారి గుట్టుబయటపెడతానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ కరిముల్లా, వక్ఫ్‌బోర్డు జిల్లా అధ్యక్షులు మీరామొహిద్దీన్, ముస్లిం సంచార జాతుల చైర్‌పర్సన్ ఆసిఫాబాబా, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాలకొండ ఆదాయం రూ.9.31లక్షలు



వలేటివారిపాలెం ఏప్రిల్ 22, ప్రభాతవార్త మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీ నంసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు. ఈ శనివారం స్వామివారికి రూ.9,31,313ల మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీశంకర్, నరసింహాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.7,450లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.31,440లు, వివాహాలు వలన 4700, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.61,825లు, వాహనపూజల వలన రూ.4,700లు, ప్రత్యేకదర్శనం రూ.2,96,900లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.660లు, రూముల అద్దెలు రూ.32,670లు, కవర్ల అమ్మకం వలన రూ.9,300లు, అన్నదానం నిమిత్తం రూ.2,54,288లు లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,99,500లు, విరాళాలు వలన రూ.34,000లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు. ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు భక్తులకు దర్శన ఏర్పాట్లును పర్యవేక్షించారు.

## పోకూరులో ఇదేం ఖర్మ కార్యక్రమం



వలేటివారిపాలెం మే 19 , ప్రభాతవార్త మండలంలోని పోకూరులో శనివారం మండల తెదేపా ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ ఆనాడు ఒక అవకాశం ఇవ్వమని ప్రజలను ప్రాధేయపడి చివరకు వంచనకు గురి చేశారని వివరించారు. ఒక అభివృద్ధి పనికూడా జరగలేదన్నారు. కార్యకర్తలంతా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వ్యతిరేకవిదానాలను తెలియచేశారు. గడపకు గడపకు వచ్చే వైసీపీ నేతలను నిలదీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు ఘట్టమనేని లక్ష్మినరసింహం, గట్టమనేని వెంకటేశ్వర్లు, సీనియర్ నేత గట్టమనేని చెంచురామయ్య, గురిజాల బెంజమన్, నలమోతు రవీంద్ర, బొల్లినేని తిరుమలరావు, డి.నాగ భూషణం, నవులూరి రమణయ్య, సుబ్బానాయుడు, హర్షవర్ధన్ ఎల్ మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాకన రవీంద్ర,అరుణ్‌కుమార్ టిడిపిలో చేరిక



ముత్తుకూరు, మే20, ప్రభాతవార్త మాజీమంత్రివర్యులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమక్షంలో ముత్తుకూరు మండలం, నేలటూరు పంచాయతీ మాకన రవీంద్ర, మాకన అరుణ్‌కుమార్‌లు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని కండువాలు కప్పిపార్టీలోకి చంద్రమోహన్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు ఈపూరు మునిరెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీపతిబాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



కావలి, మే 20 ప్రభాతవార్త జూనియర్ నందమూరి తారక రామారావు 40వ జన్మదినం సందర్భంగా శనివారం కావలి పట్టణంలోని ఎయం బేకరీ సెంటర్‌లో కావలి టౌన్‌వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ జగదీష్, సాయి, విజయ్, బాలకృష్ణ, ప్రసన్నకుమార్ తదితరులు మాట్లాడారు. కావలి టౌన్‌వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అందరి తరపున స్వర్గీయ నందమూరి తారక రామారావు మనుమడు భారతదేశపు అత్యుత్తమ నటుడు, యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పాదాచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ మురళీమోహన్, కృష్ణ, అబ్దుల్, శ్రీకాంత్, అభిమానులు పాల్గొన్నారు.

## వాణిజ్య భవనాలకు ఖచ్చితంగా యూజర్ చార్జీలు చెల్లించాలని కమిషర్ ఆదేశం



నెల్లూరు కార్పొరేషన్, మే20, ప్రభాతవార్త నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న వాణిజ్య భవనాలు యూజర్ చార్జీలను క్రమం తప్పకుండా చెల్లించాలని కమిషనర్ వికాస్‌మర్మత్ ఆదేశించారు. స్థానిక మినీ బైపాస్ లోని డిఎస్ఆర్ గెస్ట్ ఇన్, విశాల్ మార్ట్, స్టోన్ హౌస్‌పేటలోని పాండురంగ అన్నదాన సమాజం, సు మంగళి కళ్యాణమండపం, పొదలకూరు రోడ్డులోని నెల్లూరు క్లబ్ లను కమిషనర్ శనివారం సాయంత్రం సందర్శించి నిర్వాహకులతో మాట్లాడారు. నగరపాలక సంస్థ చెల్లించాల్సిన పన్నుల బకాయిలు లేకుండా చెల్లించాలని, పన్నుబకాయిదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. అనంతరం స్థానిక మన్సూర్‌నగర్, మెక్లిన్స్ రోడ్డు ప్రాంతాల్లో కాలువను ఆక్రమించిఇంటి నిర్మాణాన్ని చేపట్టిన ఫిర్యాదును కోర్టు సూచనల మేరకు ప్రత్యక్షంగా పరిశీలించారు. 15రోజుల గడువులోపు అక్రమ నిర్మాణాన్ని స్వచ్ఛందంగా తొలగించాలని, లేకుంటే కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మాణాలను తొలగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖాధికారి, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిరుపయోగ వస్తువులను రీసైక్లింగ్ ప్రక్రియ కోసం అందించండి



నెల్లూరు కార్పొరేషన్, మే20, ప్రభాతవార్త గృహాలలో వాడకంలో లేని నిరుపయోగ ప్లాస్టిక్, పాత పుస్తకాలు, దుస్తులు, చెప్పులు వంటి వస్తువులను నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ ఆర్ కేంద్రాల్లో అందజేస్తే, రీసైక్లింగ్ ప్రక్రియ ద్వారా ప్రకృతికి అనుగుణంగా వాటిని పునరుత్పాదన చేయగలమని కమిషనర్ వెల్లడించారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 46వ డివిజన్ గాంధీ బొమ్మ కూడలిలో స్వతంత్ర పార్కు ప్రాంగణంలో ఈ కేంద్రాన్ని శనివారం కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరవ్యాప్తంగా ఉత్పత్తిని తగ్గించేందుకు 3ఆర్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పునరుత్పాదన చేయగల వస్తువులను నగరవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న ఆర్‌ఆర్‌ఆర్‌కేంద్రాలకు అందించాలని, సేకరించిన వస్తువులలో ఉపయోగించబడిన వాటిని అవసరమైన ప్రజలకు ఉచితంగా అందిస్తామని కమిషనర్ తెలిపారు. రీసైక్లింగ్ చేయగలిగిన అన్ని వస్తువులను పునరుత్పాదక కేంద్రాలకు పంపించి నగరంలో వ్యర్థాలను తగ్గించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వేలూరు మహేష్, నేతాజీ సుబ్బారెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, అదనపు కమిషనర్ శర్మద, సంపత్‌కుమార్, ఈఈ చంద్రయ్య, డిఈ సురేష్, మాధవి, సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జగనన్న ఇండ్ల నిర్మాణాలు పరిశీలించిన ఎంపిడిఒ



**సంగం మే 20 ప్రభాతవార్త:** సంగం మండలం తిరమనతిప్ప వద్ద జగనన్న ఇళ్ల నిర్మాణాలను ఎంపిడిఒ గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయలని కాంట్రాక్టర్లకు సూచించారు.ఇళ్ల నిర్మాణాలలో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## వేసవి సెలవలలో సరదాగా



**ఉదయగిరి మే 20 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని ఎంఇఒ కార్యాలయంలోమండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులందరు సమక్షంలో సెలవలలో సరదగా అనే కార్యక్రమాని ్న ఎంఇఒ షేక్ మస్తాన్‌వలి నిర్వ హించారు.ఈకార్యక్రమంలో భాగంగా 3,4,5 తరగతులకు సంబంధించి పుస్తకాలను ఆయా ప్రధా నో పా ధ్యాయులకు అందజేశారు. అంతేకాకుండా రాగిజావకు ప్రభుత్వం అందించిన గ్లాసులను ఆయా స్కూ ళ్లకు పంపిణిచేశారు. అదే విధంగా పిల్లలో రక్తహీనత లేకుండా తగిన సమయంలో వాళ్లకు ఆరోగ్యపరమైన వైద్యం అందించాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యాశాఖ అధికారులు పాల్గోన్నారు.

## బ్లూక్రాస్ సహకారంతో వీధికుక్కలకు టికాలు



**కోవూరు మే 20 ప్రభాతవార్త:** కోవూరు మండలం కోవూరు పంచాయితీ పరిధిలో శనివారం బ్లూక్రాస్ సహకారంతో వీధి కుక్కలకు టీకాలు వేసే కార్య క్రమాన్ని చేపట్టారు. పంచాయితీ పరిధిలో ఉన్న సొంత కుక్కల యజమానులకు కూడా ఈ కార్యక్రమాన్ని పూర్తి స్ధాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు,బ్లూక్రాస్ సభ్యులు,పారిశుద్ద్యకార్మికులున్నారు.



## త్వరితగతిన గృహనిర్మాణాలు పూర్తి చేయాలి

**ఉదయగిరి మే 20 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని శకునాలపల్లి పంచాయితీలో హౌసింగ్‌కి సం బంధించి లేవుట్‌లను ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ పరిశీలించారు. లబ్దిదారులు త్వరగా ఇళ్ల కార్యక్రమం మొదలు పెట్టుకొని పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇంత వరకు పనులు మొదలుపెట్టని లబ్దిదారులు వారి యొక్క ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకొని రావాలని ఆయన కోరారు. అనంతరం శకునాల పల్లి సచివాలయాన్ని సందర్శించిన ఆయన రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగుసూచనలు చేశారు .ఈకార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ గాజుల ఇమ్రాన్, కరిముల్లా, సచివాలయ సిబ్బంది వాలింటరీలు



పాల్గోన్నారు.

## వాలంటీర్ల వందనం కార్యక్రమ ఏర్పాట్ల పరిశీలన

**కోవూరు మే 20 ప్రభాతవార్త:** కోవూరులోని సంఘ మిత్ర కార్యాలయం ప్రాంగణంలో ఈనెల 22 న చేపట్టనున్న వాలంటీర్ల వందనం కార్యక్రమానికి సంబందించి చేపట్టనున్న ఏర్పాట్లను శనివారం రాష్ట్ర వ్యవసాయ సలహామండలి సభ్యులు డి.నిరంజన్‌బాబురెడ్డి పరిశీలించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి హాజరౌతున్నట్లు దీనికి సంబందించిన ఏర్పాట్లను యుద్దప్రాతిపదికన చేపట్టేలా తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీహరి, మండల యువజన విభాగం అద్యక్షులు చిరంజీవి సచివాలయ కన్వీనర్ కె ప్రసాద్ తదితరులున్నారు.

## ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలకు తరలిరండి



ఉదయగిరి మే 20 ప్రభాతవార్త ఉదయగిరి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ,నాయకులు ఈనెల 21 వ తేది నెల్లూరులోనిమినిబైపాస్ నందు గల మహేశ్వరీ ,పరమేశ్వరీ కళ్యాణ మండపంలో జరిగే ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలకుభారీగా తరలిరావాలని మండల కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏపిలోనే కాకుండా దేశ విదేశాలలో శతజయంతి వేడుకలు ఘనంగా




జరుపుకోవాలని ఆశించడం సంతోషకరమని తెలిపారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గోన్నారు.

## రైతులతో వింజమూరు ఎడిఎ సమావేశాలు

**కొండాపురం, మే 20 ప్రభాతవార్త** కొండాపురం మండలం కొమ్మి, సత్యవోలు అగ్రహారం, పార్లపల్లి గ్రామాలలో వింజమూరు ఎడిఎ ఎన్.రామిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం రైతులతో సమావేశాలు నిర్వ హించారు.వేసవిలో నల్ల నేలలో సజ్జ, నువ్వు, జనుము సాగు చేయాలని రైతులకు కెవికె శాస్త్రవేత్త కె.కిర ణ్‌కుమార్‌రెడ్డి, ఎటియంఎ డిపిడి ఉపసంచాలకులు జి.శివనారాయణలతో సలహాలు, సూచనలు ఇచ్చారు. నానో యూరియా, నానో డిఎపి గురించి ఇఫ్‌కో డిస్ట్రిక్ట్ మేనేజర్ వి.ఎల్.లక్ష్మి నారాయణ తెలియజేశారు. శనగ వేసే పొలాల్లో వేసవిలో ఖాళీగా వుంచకుండా మే 15 నుండి జూన్ 15వ తేది మధ్యలో వాన పడితే

## చిల్లకర్ర వేలం



వరికుంటపాడు,మే20,ప్రభాతవార్తఃమండలపరిధిలోని వేంపాడుగ్రామ పంచాయతీలోవున్న ఊరచెరువులో చిల్లకర్రను కొట్టుకునేందుకు ఇరిగేషన్ డి.ఇ రవి ఆద్వర్యంలో శనివారం సచివాలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహించారు.మొదట ఎ.ఇ ఖాదర్‌మస్తాన్ ప్రభుత్వం నిర్దేశించిన 1.63,144రూపాయలతో పాటను ప్రారంబించారు.ఈపాటకు అదేగ్రామానికి చెందిన వారితోపాటు అశోక్‌నగర్,కనియంపాడు,ప్రకాశంజిల్లా పా మూరునుంచి పాటలో పాల్గొన్న డిపాజిట్‌దారులు ఒకరికొకరు పోటీపడుతు ధరను అమాంతం పెంచడంతో ఉత్కంటత నెలకొంది.చివరికి అదేగ్రామానికి చెందిన సర్పంచ్ తాతపూడి విజయమ్మ కుమారుడు అబుష లోమ్ 3,3000రూపాయలకు పాటపాడి చిల్లకర్రను సొంతంచేసుకున్నాడు.ఈపటకు సంబందించిన నగదును మొత్తం వారంరోజులలోపు తమ కార్యాలయంలో చెల్లించి అనుమతి పత్రాలు పొందాలని డి.ఇ రవి సూచించారు.ఈహక్కుదారుడు ఆరునెలలలోపు ప్రక్రియను పూర్తిచేయాలని చెప్పారు.

## ఉపాది కూలీలకు వసతుల కల్పన




వరికుంటపాడు,మే20,ప్రభాతవార్తఃభానుడు భగ,భగ మంటుండడంతో ఉపాదిహామి పదకంలో పనిచేసే కూలీలకు అవసరమైన వసతులు కల్పిస్తున్నట్లు ఎ.పి.ఒశ్రీనివాసరావు తెలిపాడు.శనివారం మండలంలోని జడదేవి గ్రామంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు.కూలీలకు అవసరమైన మంచినీ రు, ఓఆర్‌ఎస్‌పాకెట్లు,మెడికల్ కిట్లతోపాటు నీడవుండేల పట్టలను అందుబాటులో వుంచేల ఫీల్డ్ అసిస్టెంట్లతో పా టు మేట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఎఫ్.ఎ రోశయ్య,తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు 66వ వర్ధంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ



కందుకూరు,మే20,ప్రభాతవార్త స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు 66వ వర్ధంతి సందర్భంగా కోవూరు రోడ్డులోని ప్రకాశం పంతుల విగ్రహానికి ఆంధ్రకేసరి సేవా సమితి తరుపున మరియు అభిమానులు విశేషంగా పాల్గొని పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులకు,గవర్నమెంట్ హాస్పిటల్లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రకేసరి సేవాసమితి అధ్యక్షులు ఎం.వి మురళీమోహన్,ప్రధాన కార్యదర్శి ఐ.వి సుబ్రహ్మణ్యం,జనార్ధనస్వామి దేవాలయం చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం,రిటైడ్ ఎమ్మార్వో కేఎస్ వెంకటేశ్వర్లు,ప్రముఖన్యాయవాధి జగదీష్,ఆర్‌వి కృష్ణమోహన్,నాగరాజు,సాయి,పైడిపాటి కౌండిన్య తదితరులుపాల్గొన్నారు.

## రాజగోపుర నిర్మాణానికి విరాళం



కందుకూరు,మే20,ప్రభాతవార్త శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ స్కందపురి జనార్ధనస్వామి ఆలయ రాజగోపుర నిర్మాణానికి నీటిపారుదల శాఖ ఇం జనీరు ప్రసాద్ వారి ధర్మపత్ని సౌమ్య రూ.5,11 6 లుశాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి చేతులమీదుగా ఆలయ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందానికి అందజేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మానుగుంటమహీధర్‌రెడ్డి మా ట్లాడుతూ జనార్ధనస్వామి ఆలయ రాజగోపుర నిర్మాణం శరవేగంగా కొనసాగుతుందని భక్తులు తమవంతు విరాళాలు అందజేస్తున్నారని తెలి పా రు.రాజగోపుర నిర్మాణానికి ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు వారి కుటుంబసభ్యులకు శ్రీ జనార్ధనస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఆలయ ఈవో బైరాగి చౌదరి పాల్గొన్నారు.

## మాజీ యంపీపీ చెన్ను జ్ఞాపకార్ధం 36 సిలీండర్ల ఆక్సిజన్ ఆందజేత




రాపూరు,మే20ప్రభాతవార్త దివంగత రాపూరు మండల ప్రజాపరిషత్ ఆధ్యక్షుడు చెన్ను బాలకృష్ణా రెడ్డి జ్ఞాపకార్ధం రాపూరులోని ప్రభుత్వసామాజిక ఆరోగ్య కేంద్రానికి 36 సిలీండర్ల ఆక్సిజన్‌ను శనివారం చెన్ను కుటుంబ సభ్యులు ఆందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ సిలీండర్లు వున్నప్పటికి అందులో అక్సిజన్ లేక ఆసుపత్రికి అత్యవసరంగా వచ్చే రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో విషయం తెలుసుకున్న చెన్ను కుటుంబ సభ్యులు దివంగత రాపూరుయంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి జ్ఞాపకార్ధంగా 36 సిలీండర్ల అక్సిజన్‌ను ఆసుపత్రికి వైసిపి నాయుడు నల్లవడ్లవెంకటరమణా రెడ్డి ద్వారా ఆందజేశారు.

## నిరుపేద ఒంటరి మహిళకు నిత్యావసర వస్తువులు



కావలి, మే 20 ప్రభాతవార్త తుఫాన్‌నగర్‌కు చెందిన నిరుపేద ఒంటరి మహిళ ఆయేషా అనా రోగ్య సమస్యతో వైద్య ఖర్చుల కోసం 13 వేల రూపాయలు నగ దు, నిత్యావసర వస్తువులు, బియ్యం అందజేశారు. శనివారం కావలి సంయుక్త సేవా సంస్థ ఆ ధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, యం.వి.య ఎన్ .ప్రసాదరావు, దేవరకొండ విజయ్‌కుమార్‌లు పాల్గొని నగదు, వసు్తవులు అందజేశారు. దాతల సహ కారంతో నిరుపేద మహిళను ఆదుకోవడం జరిగిందన్నారు.

## స్ధాయిని దిగజార్చుకొని మాట్లాడడం సిగ్గుచేటు



ఆత్మకూరు,మే20ప్రభాతవార్త: రాష్ట్రానికి 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశానని చెప్పుకుంటున్న చంద్రబాబు తన స్థాయిని దిగజార్చుకొని మాట్లా డడం సిగ్గుచేటని ఆత్మకూరు వైసిపి నాయకులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జెఎసి కన్వీనర్ డాక్టర్ సిహెచ్.ఆదిశేషయ్యలు పేర్కొన్నారు. శనివారం మేకపాటి క్యాంప్ కార్యాల యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు అంకణాల స్థలం శవా లు పాతిపెట్టడానికా అని చంద్రబాబు విమర్శించడం ఆయన రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. తాను రెండు ఎకరాలు కలిగిన పేదవాడినని చెప్పుకునేచంద్రబాబు పేదలనే విమర్శించడం ఆయన దివాళా కోరు తనానికి నిదర్శనమన్నారు. ఆయన సంపూర్తిగా నిర్మించిన టిడ్కో భవనాల్లో లబ్ధిదారులకు ఎన్ని అంకణాల్లో ఇళ్ళు నిర్మించారని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో 30లక్షల ఇళ్ళ స్థలాలుకానీ, ఇళ్ళుకానీ పంపిణీ చేసింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనని కేంద్రం కితాబిచ్చిన విషయం బాగు గుర్తుంచుకోవాలన్నారు. డిప్రెషన్‌లో నోటి కొచ్చినట్లు మాట్లాడడం సరికాదని హెచ్చరించారు. అమరావతిలో ఇళ్ళ స్థలాలు కేటాయిస్తే మురికివాడలా తయారవుతాయని పేదలను కించపరిచేలా బాబు మాట్లాడడం తగదని హితవుపలికారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి సమీపంలోని జయంపు గ్రామంలో దళితులకు చెందిన భూమిని చంద్రబాబు ఆక్రమించిన విషయం వాస్తవం కాదా అని వారు ప్రశ్నించారు. అసలైన పేదలను గుర్తించి లే అవుట్లు ఏర్పాటు చేసి అందరితో సమానంగా వేలాదిమంది దళితులకు ఇళ్ళ స్థలాలు కేటాయిస్తుంటే హర్షించాల్సింది పోయి ఇష్టా రాజ్యంగా బాబు మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కబద్దార్ చంద్రబాబు అని వారు హెచ్చ రించారు. రాష్ట్రంలో సొంత ఇళ్ళులేనివారు ఉండకూడదనే లక్ష్యంతో వైఎస్‌జగనన్న ఇళ్ళ స్థలాలు కేటాయి స్తున్నారని ఆలక్ష్యం నెరవేరేలా తాము వెన్నంటే ఉంటామని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్‌ఎస్.కె.సర్దార్, డిటిఎస్‌సి సెల్ అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు , వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభాగ్యులకు కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ ఆర్థికసాయం



వింజమూరు,మే20ప్రభాతవార్త: వింజమూరు పంచాయతీ పరిధిలోని అశోక్‌నగర్ ప్రాంతంలోని చార్లెస్ కాలనీ కిచెందిన కట్టా బ్రహ్మయ్య కుటుంబానికి శనివారం కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో 20వేల రూపాయల ఆర్థికసహాయాన్ని అందజేశారు. గురువారం సాయంత్రం వింజమూరులో కురిసిన గాలి,వానకు కట్టా బ్రహ్మయ్య నివాసముంటున్న ఇంటిరేకులు గాలికి లేచిపోయాయి. దాంతో బ్రహ్మయ్య , ఆయన భార్య తమ చంటి బిడ్డతో ఇంటినీడలేక రోడ్డున పడ్డారు. దీన్ని గమనించిన స్థానిక ఏడుకొండలు టిడిపి నాయకులు గూడా నరసారెడ్డి, మంచాల శ్రీనివాసులునాయుడు దృష్టికి తీసుకెళ్ళడంతో వెంటనే వారిని ఆదుకునేందుకు కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ దృష్టికి ఈవిషయాన్ని తీసుకువెళ్ళారు. వెంటనే స్పందించిన కాకర్ల సురేష్ తాను వేరే ప్రాంతంలో ఉన్నప్పటికీ కష్టంలో ఉన్న బ్రహ్మయ్య కుటుంబాన్ని ఆదుకునేందుకు వెంటనే తమ ట్రస్ట్ సభ్యుల ద్వారా 20వేల రూపాయల ఆర్థికసాయాన్ని టిడిపి నేతలు మంచాల శ్రీనివాసులునాయుడు, గూడా నరసారెడ్డిల సమక్షంలో అందజేశారు. దాంతో ఆ ప్రాంత వాసులు కాకర్ల సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ, ప్రవేటు కళాశాలల సమస్యల పరిష్కారానికై వినతి



వింజమూరు,మే20ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రవేటు కళాశాలల సమస్యలను వెంటనే పరిష్క రించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిలభారత రాష్ట్రీయ సైకిక్స్ మహాసంఘం డిమాండ్ చేసింది. శనివారం రాష్ట్ర ఉన్నతవిద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్‌డాక్టర్ హేమచంద్రారెడ్డి, డిగ్రీ కళాశాలల కమీషనరేట్ కమీషనర్ డాక్టర్ పోలా భాస్కర్‌ను ఎపిఆర్‌ఎస్‌ఎం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ వైవిరామిరెడ్డి , ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంగి నేని రంగనాథ్‌లు వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా రాష్ట్రంలో గడిచిన రెండుమూడు సంవత్సరాలుగా డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు ఆలస్యంగా జరుగుతున్నాయని గత సంవత్సరం జూన్ జరగాల్సిన ప్రవేశాలు నవంబర్‌లో జరిగాయని చాలామంది విద్యార్థులు రాష్ట్రంలో డిగ్రీ లో రెగ్యులర్‌గా ప్రవేశాలు పొందలేక ఆన్‌లైన్‌లో డిస్టెన్స్ లేదా ప్రవేట్ మోడ్‌లో అడ్మిషన్లు పొందుతున్నారన్నారు. ప్రస్తుతం డిగ్రీ కళాశాలలో సెమి స్టర్ సిస్టం ఉన్నందున ప్రతి ఆరు నెలలకు పరిక్షలు జరపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రవేశాలు ఆలస్య మైనందువలన సెమిస్టర్లు తొందరగా ముగించి పరిక్షలు నిర్వహిస్తున్నందువలన విద్యార్థుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయన్నారు. కావున రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు త్వరగా జరపాలని వారు కోరారు. ప్రతి సంవత్సరం డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల తర్వాత మాత్రమే ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలు జరిగేవని, కానీ రెండుమూడు సంవత్సరాలుగా ఇంజనీరింగ్ కళాశాలల్లో మూడు దపాలు ప్రవేశాలు అయినతర్వాత డిగ్రీ ప్రవేశాలు జరుపుతున్నారన్నారు. దీనివలన డిగ్రీలో చేరాల్సిన విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొం టు న్నారన్నారు. వెంటనే చర్యలు చేపట్టి జూన్30లోపు డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## గిరిజన కుటుంబానికి 5 వేలు ఆర్థిక సహాయం



సంగం మే 20 ప్రభాతవార్త సంగం మండలం తరుణవాయి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లుకాలిపోయి వీదిన పడ్డ గిరిజన కుటుంబానికి మాజీ జడ్‌పిటిసి మెంబర్ తుంగా ఇందూదర్‌రెడ్డి 5 వేల రూపాయాలు అందజేశారు.చౌటురి పోలయ్య గిరిజన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని,ప్రభుత్వ పరంగా ఇంటి నిర్మాణానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఎన్నికల్లో ఎంప్లాయిస్ సంఘ్ విజయకేతనం



**బిట్రగుంట, మే 20 ప్రభాతవార్త** బిట్రగుంట రైల్వే ఇన్స్‌టిట్యూట్ పాలకవర్గానికి గత రెండు రోజుల నుంచి నిర్వహించిన ఎన్నికలలో రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ విజయకేతనం ఎగురవేసింది. ఈ నెల 19 వ తేది ఉదయం 8 గంటల నుండి రాత్రి 8గంటల వరకు, శని వారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పాల కవర్గ ఎన్నికలు రైల్వే ఎడిఇఎన్ అపూర్వవశిష్ట పర్యవేక్షణలో జరి గాయి. మొత్తం 584 మంది కార్మికుల ఓటర్లు వుండగా 447 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇన్స్‌టిట్యూట్ కార్యదర్శిగా ఎంప్లాయిస్ సంఘ్ అభ్యర్థి రైల్వే గార్డు మోమిడి మల్లికార్జున తన సమీప మజ్దూర్ యూనియన్ అభ్యర్థి శ్రీహరిపై 86 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కార్యవర్గ సభ్యుల్లో మొత్తం ఆరింటిలో ఎంప్లాయిస్ సంఘ్ 4, రైల్వే ఎస్సీ,ఎస్టీ సంఘ్ ఒకటి, మజ్దూర్ యూనియన్ ఒకటి కైవసం చేసుకుంది. సహాయ కార్యదర్శి, కోశాధికారి పదవులు మజ్దూర్‌యూనియన్, ఎంప్లాయిస్ సంఘ్ చేజిక్కించుకున్నాయి.

## విద్యార్థులలో పోటీ తత్వం పెరగాలి



రాపూరు,మే20ప్రభాతవార్త విద్యార్థులలో పోటీ తత్వం పెరగాలని రాపూరు గ్రంధాలయ అధికారిణి ధనమ్మ తెలిపారు. వేసవి శిక్షణా తరగతులలో బాగంగా శనివారం గ్రంధాలయానికి వచ్చిన విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ గోప్ప,గోప్ప,పరిశోధకలు,మేదావులు చరిత్రకు సంబందించిన గ్రంధాలు చదివినప్పుడు వారికి ధీటుగా మనం కూడా ఎదన్నా సాధించాలనేపోటీ తత్వం పెరిగితే చదువులలో మంచి పలితాలు సాధించ˘వచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరు పోటీ తత్వాన్ని ఆలవరచుకున్నప్పుడే మంచి పలితాలను సాధించవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రంధాలయ సహాయకుడు వెంకటేశ్వర్లు, విద్దార్దులు వున్నారు.

## పాలిసెట్ ఫలితాల్లో సత్తాచాటిన ఐఎంఎస్ విద్యార్థిని



**కావలి రూరల్, మే 20 ప్రభాతవార్త** 2023 సంవత్సరంలో నిర్వహించిన పాలిసెట్ పరీక్షా ఫలితాలలో కావలి పట్టణానికి చెందిన ఐఎస్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థిని వి.సాత్వికరెడ్డి 120 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 71వ ర్యాంక్ దక్కించుకొని అందరి మన్ననలు పొందింది. వి.సాత్వికరెడ్డి విద్యా కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొందారు. ఈ విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో ఈ విద్యార్థిని 575/ 600 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా ఐఎస్ స్కూలు కరస్పాండెంట్ యం.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో తమ విద్యార్థిని 71వ ర్యాంక్ సాధించడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో కూడా మంచి ర్యాంకులు సాధించాలనికోరారు.ఈ కార్యక్రమంలో విద్యా కోచింగ్ సెంటర్ డైరెక్టర్ వి.హరనాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొని సాత్వికరెడ్డిని అభినందించారు.

## జవహర్ భారతి అధ్యాపకునికి డాక్టరేట్ ప్రదానం



**కావలి రూరల్, మే 20 ప్రభాతవార్త** కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకులు చల్ల కొలుసు సుబ్బరాయుడుకు విక్రమ సింహపురి యూనివర్శిటీ కామర్స్ విభాగం నుండి డాక్టరేట్ ప్రధానం చేసింది. కావలి విఎస్ యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.హెచ్.శ్రీనివాసరావు పర్యవేక్షణలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమలలో మహిళా వ్యాపారవేత్తలకు వుండే అవకాశాలు, సవాళ్లు అనే అంశంపై పరిశోధన గావించి సిద్దాంత వ్యాసం సమర్పించినందుకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు విఎస్ యూనివర్శిటీ పరీక్షల నిర్వహణాధికారి డాక్టర్ ఆర్.ప్రభాకర్ తెలిపారు. ఈ సిద్దాంత వ్యాసం కొత్తగా సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమలోకి ప్రవేశించే ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలకు సమాచార పరంగా ఒక కరదీపకలా ఉపయోగపడుతుందని పలువురు మేధావులు తెలిపారు. జవహర్ భారతి పూర్వ విద్యార్థి అధ్యాపకుడైన సుబ్బరాయుడు తను ఈ స్థాయి రావడానికి కారణం ప్రత్యక్షంగా, పరోక్షంగా విశ్వోదయ వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి ఆశీస్సులు, విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి నిరంతర ప్రోత్సాహం ఎప్పటికీ మరువలేనని తెలిపారు. జవహర్ భారతి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది డాక్టరేట్ పొందిన సుబ్బరాయుడుని అభినందించారు.

## రామనారాయణరెడ్డి పరామర్శ



కోవూరు మే 20 ప్రభాతవార్త కోవూరు మండల స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ పార్టీ నాయకులు గాదిరాజు ఆశోక్‌కుమార్ మాతృమూర్తి నాగేశ్వరమ్మ ఇటీవల మృతి చెందారు.ఈ మేరకు వారి కుటుంబసభ్యులను మాజీ మంత్రి వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన పలువిషయాలపై చర్చించారు.ఈకార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, బిజెపి నాయకులు చక్రవర్తి,గాదిరాజు బాస్కర్,మధు సూద న్‌రావు, సుధాకర్‌రావు తదితరులున్నారు.

## కొండబిట్రగుంటలో భక్తులకు అందుబాటులో తాగునీరు, మజ్జిగ కేంద్రాలు



**బిట్రగుంట, మే 20 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుండటంతో వేసవి తాపానికి తట్టుకునేందుకు చల్లని తాగునీరు, మజ్జిగ కేంద్రాలను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సూచనల మేరకు ఏర్పాటు చేసినట్లు ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి తెలిపారు. దేవస్థానంలో ఏర్పాటు చేసిన వీటిని స్వయంగా ఆయన ప్రారంభించి భక్తులకు పంపిణీ చేశారు. దీంతో పాటు దేవాలయ ప్రాంగణం నుండి శ్రీవారి మెట్ల వరకు గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేసినట్లు కూడా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి ఎ.రాధాకృష్ణ, ప్రధాన అర్చకులు ఈపూరి సత్యనారాయణాచార్యులు, ధర్మకర్తల సభ్యులు అరవ తులసిరాం, ఓబుల్‌రెడ్డి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మఒడిని బూచిగా చూపుతున్న జగన్



**నెల్లూరు మే 20, ప్రభాతవార్త-వైద్యం** జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అమ్మఒడిని బూచిగా చూపి ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేదని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్అజీజ్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఏ సమస్యపై ప్రశ్నించినా అమ్మఒడి ఇచ్చినానని జగన్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కోటి 20లక్షల ఇళ్ళకు తిరిగిన టీడీపీ నాయకుల సర్వేలో ప్రజల్లో ప్రభుత్వంపై పూర్తి అసంతృప్తిగా ఉన్నారని తేలిందన్నారు. ప్రజలకు సంక్షేమాలు అందాయా లేదా, ప్రజలకు ఇచ్చిన హామీలు తీర్చిందా లేదాని ఇంటింటికి తిరిగి ప్రజా అభిప్రాయాలు తెలుసుకున్నాక, వారి అభిప్రాయాలను సేకరించిన, ఆశ్చర్యానికి గురయ్యాయని, నిత్యావసర ధరల పెంపు వల్ల 74.85శాతం, మద్యపానం 72,18 శాతం, నిరుద్యోగ సమస్యలతో 71.4శాతం, రోడ్ల వ్యవస్థపై 69.1శాతం, విద్యుత్ సమస్యపై 67.82 శాతం, మహిళలకు రక్షణ కరువుపై 63.51శాతం, రైతుల ఆత్మహత్యలపై 61శాతం, నిధుల దుర్వినియోగంపై 60 శాతం మంది, ప్రజల ఆవేదన వ్యక్తం చేసి గుండెలు బాదుకుంటున్నారన్నారు. విడతలవారీగా మద్యపాన నిషేదాన్ని చేపడతానని చెప్పి, మాట తప్పి వ్యారస్తులు పారిశ్రామిక వేత్తల పన్నులతో నడపాల్సిన రాష్ట్రాన్ని నేడు మహిళల తాళిబొట్టుపై నడపడం దుర్మార్గమని పేర్కొన్నారు. జగన్ నాశనం చేసిన రాష్ట్రాన్ని బాగుచేయడం అంత సులభమేనని మీకాదని, ఏ సమస్యలు ఎంతశాతం ఉన్నాయనేవి గణాంకాలతో సహా మావద్ద ఉన్నాయని టీడీపీ ప్రభుత్వం వచ్చాక ఎలా చేయాలి ఏం చేయాలనేది క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అన్నారు. ఏపీలో రోడ్లు సహజంగా పాడవలేదని ఇసుక మాఫియా గ్రావెల్ మాఫియా అరాచకాల ద్వారా రోడ్లు దుర్భరంగా తయారయ్యాయని అన్నారు. దేని గురించి అడిగినా ఏమి ప్రశ్నించిన అన్నిటికీ జగన్ అమ్మఒడి అని సమాధానం చెపుతున్నారని విమర్శించారు. ఇప్పటికి ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి కరెంటు కోతలు విధిస్తూ కోతలు లేని కరెంటు అంటూ భారతి పత్రికలో ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. ఆంధ్రాలో మహిళలకు రక్షణ కరువైందని సాక్షాత్తు సీఎం ఇంటి పరిసరాల్లోనే మానభంగాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. గతంలో అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు శిక్షలు, పరిష్కారాలు వెంటనే ఉండేవని, ఇప్పుడు దిశ చట్టానికి దిశ లేకుండాపోయిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేదని కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే రెండోస్థానంలో ఉందన్నారు. టీడీపీ హయాంలో నెల్లూరులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థని తీసుకుని వచ్చామని దాని పనులు అప్పుడే 95శాతం పూర్తి చేశామని, మిగితా 5శాతం కూడా పూర్తి చేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. ఈ ప్రభుత్వంలో ఇసుక దొరకక అన్ని రంగాలు కుదేలు అయిపోయాయన్నారు. ఇలాంటి సమయంలో చంద్రబాబునాయుడు అనుభవం, లోకేష్ యువశక్తిలతోనే ఆంధ్రా స్వర్ణయుగంగా తయారు అవుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, నగర అధ్యక్షుడు మామిడాల.మధు, దొడ్డపనేని.రాజానాయుడు, మన్నెం.పెంచలనాయుడు, మేకల.నరేంద్రరెడ్డి, ఊరందూరు.సురేంద్రబాబు, మొయినుద్దీన్, కమ్మ.పెంచలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మన హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం



**నెల్లూరు మే 20, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు ఆర్టీసి బస్టాండు సమీపం అరవిందనగర్‌లో ఉన్న మన హాస్పిటల్‌లో శనివారం ఉదయం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 30 మంది రక్తదాతలు పాల్గొని నోవా బ్లడ్ బ్యాంక్ వారికి రక్తదానం ఇచ్చారు. మన హాస్పిటల్ అధినేత డాక్టర్ మారం.సుధాకర్ మాట్లాడుతూ తనతోపాటు రక్తదానం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యవంతుడైన ప్రతి వ్యక్తీ 3నెలలకొకసారి రక్తదానం చేయవచ్చున్నారు. రక్తదానం ఆవశ్యకతను చాటేందుకు తహ హాస్పిటల్‌లో ఈ శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా రక్తదాన శిబిరాలు జరుపుతామని ఆయన వెల్లడించారు. ఈ శిబిరంలో హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ జనరల్ మేనేజర్ ఐఎస్.రావు, పముజుల.అజయ్‌కుమార్, దుద్దు.రమేష్‌బాబు, దగ్గుపాటి.రాధాకృష్ణ, నోవా బ్లడ్‌బ్యాంక్ టెక్నీషియన్లు, మన ఆసుపత్రి వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## నృసింహుని నిత్య అన్నదానానికి రూ.1 లక్ష విరాళం



**రాపూరు,మే20ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య అన్నదానానికి రూ.1లక్షవిరాళాన్ని శనివారం భక్తులు ఆందజేశారు. నెల్లూరులోని అల్లీపురంకు చెందిన అమ్మినబోయిన కావ్య, రామిరెడ్డి రఘురామి రెడ్డి అనే భక్తులు ఈ విరాళాన్ని ఆందజేశారు. కోనకు వచ్చిన వారు ముందుగా స్వామి అమ్మవార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన ప్రసాదానికి ఈ విరాళం రూ. 1లక్షను ఆలయ ప్రధాన అర్చకుడు రామయ్య స్వామి, ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డిలకు ఆందజేశారు.

## వైభవంగ గంగమ్మతల్లి గ్రామోత్సవం



జలదంకి,మే20,ప్రభాతవార్తఃయాదవుల ఆరాధ్యదేవత కోరిన కోర్కెలుతీర్చే కల్వవల్లి స్తానిక చొత్తచెరువు లోతట్టులో వెలసి విరాజిల్లుతున్న గంగమ్మతల్లి తిరునాళ్ళు శనివారం మండల కేంద్రమైన జలదంకిలో వేడుకగ ప్రారంభమయ్యాయి.ఉదయం గుడిలో కొలువైయున్న లేదోట,గంగమ్మ అమ్మవార్లకు పాలు,పెరుగు,సముద్రపునీరు,పసుపు,కుంకుమలతో చక్ర స్నాన,అభిషేకాలు చేయించారు.రాత్రివేళ పెదకాపు దేవరపల్లి మదురెడ్డి,నివాసంనుంచి పెదగొల్ల కుట్టుబోయిన కొండయ్య తదితర కులపెద్దలు వెంటరాగ సాంప్రదాయబద్దంగ మేళతాళాలతో దేవరింటికి వెళ్ళారు.గ్రామనడిబొడ్డున వెలసివున్న శీతాలమ్మకు పూజలనంతరం గంగపెట్టి బసవదేవుడు,బొల్లావులను శిరములపై వుంచి కోలాహలంగ పావనంతో ఐదుబట్లవారి నివాసానికి చేరుకున్నారు.పుట్టింటిలో సాంగాలు పూర్తిచేసుకొని ఉత్సవానికి శ్రీకారంచుట్టారు,వందలాదిమంది భక్తులు వెంటరాగ వీరదాళ్ళు మోతలు,తప్పెట్లు,మేళాలు తదితర వాయిద్యాలతో ఊరేగింపు ముందుకుకదిలింది.బ్యాంక్‌బజార్,బస్టాండ్ సెంటర్‌మీదుగ జండాచెట్టువీది ,పంచాయతీ కార్యాలయ సముదాయంనుంచి తూర్పువీధి తదితర ప్రాంతాలలోసాగిన ఉత్సవం అందరిని కనువిందుచేసిం ది.మెరిమెట్లు గొలిపే కాంతులతో అమ్మువారు దర్శనమివ్వగ భక్తులు చూసి తరించారు.

## రైతుల పొలాలకు పరిహారం అందించండి



**నెల్లూరు అర్బన్,మే20,ప్రభాతవార్త** శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో కొమ్మరపూడి గ్రామానికి సంబంధించిన ఎస్టీ,ఎస్సీ,బిసి పేదరైతులు నెల్లూరు బిట్-1లోని తమ పొలాలను ప్రభుత్వం వారి ఇళ్ల స్థలాలకు 3సంవత్సరా క్రితం తీసుకోవడం జరిగిందని,ఆ పొలాలకు సగం మందికి పరిహారం అందించి మిగిలిన 67మందికి పరిహారం అందలేదని ఈ రోజు జిల్లాపరిషత్ చైరపర్సన్ ఆనం అరుణమ్మ ద్వారా జిల్లా పరిషత్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌ను కలిసి తమ విన్నపాన్ని తెలియజేయడం జరిగింది.

## కామాక్షితాయికి బంగారు లక్ష్మీకాసుల హారం



**బుచ్చి మే 20 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయికి సంగం మండలం చెర్లో వంగల్లు గ్రామానికి చెందిన లేబూరు అఖిల్‌రెడ్డి,సుష్మిత దంపతులు 79 గ్రాములు విలువైన బంగారు లక్ష్మీకాసుల హారం భక్తితో సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు దాతలకు స్వామి,అమ్మవార్ల దర్శనం కల్పించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం దాతలకు వేద ఆశీర్వచనం అందజేశారు.

## సంచార పశు వైద్యులు ఆవుల వినీత్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు ప్రదానం



**కావలి, మే 20 ప్రభాతవార్త** డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవ నెల్లూరు జిల్లా కావలి వైద్యులు ఆవుల వినీత్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు ప్రధానోత్సవం జరిగింది. సంచార వైద్య సేవలు ప్రారంభించి నేటికి ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని విజయవాడలోని ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ గన్నవరంలో ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం నెరవేర్చే క్రమంలో భాగంగా సంచార పశు వైద్యంలో విశేష సేవలందించిన డాక్టర్ ఆవుల వినీత్‌ను ఘనంగా సత్కరించి అవార్డును అందజేశారు. ఈయంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సివో ఓ.రామకృష్ణవర్మ ఆధ్వర్యంలో పశు వైద్య వృత్తిలో అవిరళ కృషి చేసినందుకు డాక్టర్ ఆవుల వినీత్‌ను ఎంపిక చేసి సత్కరించి అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా డైరెక్టర్ ఆఫ్ యనిమల్ హజబెండరీ డాక్టర్ ఆర్. అమరేంద్రకుమార్, ఈయంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సివో రామకృష్ణవర్మ, ఎన్టీఆర్ కాలేజి ఆఫ్ వెటర్నరీ సైన్స్ గన్నవరం అసోసియేట్ డీన్ డాక్టర్ బి.శ్రీదేవిలు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా డాక్టర్ ఆవుల వినీత్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ వినీత్ మాట్లాడుతూ ఈ అవార్డు తనకు దక్కేందుకు ఈయంఆర్ఐ సంస్థ యాజమాన్యం, పశువైద్య అధికారులు, కావలి ప్రాంతంలోని పశుపోషకులు, సహచర సిబ్బంది సమిష్టి కృషేనన్నారు. ఈ అవార్డు ప్రదానంతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. తనకు సహకరించిన కావలి డిప్యూటీ డైరెక్టర్ రమేష్‌నాయక్, ఎడి మంగేశ్వరరావు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అవార్డు అందుకున్న డాక్టర్ ఆవుల వినీత్‌కు కావలి ప్రాంతంలోని పలు రంగాలకు చెందిన వారు అభినందనలు తెలిపారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించండి



మర్రిపాడు,మే20ప్రభాతవార్త: దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని అందరూ నియంత్రించాలని మర్రిపాడు డిప్యూటీ ఫారెస్ట్ ఆఫీసర్ రవీంద్రబాబు కోరారు. మర్రిపాడు సచివాలయంలో మిషన్‌లైఫ్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఆయన అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భ ంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం ఎక్కువైనందువలన పర్యావరణ పరిరక్షణకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. దీనివాలన వాతావరణంలో మార్పులకు సంబంధించిన సమతుల్యత దెబ్బతింటుందన్నారు. అందువలన ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. వాహనాల వినియోగంలోను వాహనదారులు పెట్రోల్, డీజిల్‌కు బదులుగా ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసి ఇందనం వాడకాన్ని తగ్గించాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవ సాయాధికారి రామ్మోహన్, ఫారెస్ట్ అధికారులు, సచివాలయ సిబ్బంది, మర్రిపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రక్తదానం అన్నదానం కన్నా మిన్న



**వింజమూరు,మే20ప్రభాతవార్త:** రక్తదానం ప్రాణదానంకన్నా మిన్నా అని ప్రతి ఒక్కరూ రక్తం దానం చేసి మరొకరికి ప్రాణదానం చేయాలని వింజమూరు ప్రభుత్వ వైద్యాధికారి ఉష్ణానవాజ్ తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో బ్లడ్‌బ్యాంక్‌ను ప్రారంభించే సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో అతి పెద్ద మండలమైన వింజమూరులో రక్తనిల్వల కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఈప్రాంత యువత ముందుకు వచ్చి తమను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఆరోగ్యవంతమైన వారు ఆరునెలలకొకసారి రక్తందానం చేయవచ్చన్నారు. రక్తదానంపై అపోహలను వీడి రక్తదానం చేస్తూ రక్తదాతలను ప్రోత్సహించాలన్నారు. ప్రమాద సమయంలో రక్తం దొరక్క అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అలాంటి వారికి ఈరక్తనిల్వల కేంద్రం సహాయంగా ఉంటుందన్నారు. ఈ శిబిరంలో సుమారు 50మంది యువకులు రక్తం దానం చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ గున్నం మధుమోహన్‌రెడ్డి, డాక్టర్ ఉష్ణానవాజ్, ఇప్పటికే 16సార్లు రక్తం దానం చేసి 17వ సారి కూడా గూడా నరసారెడ్డి ఈ రక్త నిల్వల కేంద్రానికి సహాయకారిగా నిలిచారు. వైద్యశాలలోని అటెండర్ గంధం వెంకట్రావ్ 28సార్లు రక్తదానం చేసి 29వ సారి కూడా చేశారు. వీరందరిని పార్టీలకతీతంగా గూడానరసారెడ్డి, మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, ఇతర నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముస్వీర్, లాబ్‌టెక్నీషియన్ హరికృష్ణ, సుల్తానా బేగం, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పీటిసి సభ్యులు రాపూరుకు ప్రత్యేక ధన్యవాదాలు

**అనంతసాగరం,మే20ప్రభాతవార్త:** నెల్లూరులో శనివారం జరిగిన జడ్పీ సమావేశంలో అనంతసాగరం మండల జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి మండలంలోని పలు సమస్యలపై వ్యవసాయ శాఖా మంత్రి కాకణి గోవర్ధన్‌రెడ్డి, జడ్పీచైర్మెన్ ఆనం అరుణమ్మల దృష్టికి తీసుకెళ్ళారు. ఈసందర్భంగా మండలంలోని బొమ్మవరం, చాపురాళ్ళపల్లి , అగ్రహారం, పలుగ్రామాలకు సోమశిల జలాలు అందించడం ద్వారా తాగునీటి ఎద్దడిని నివారించవచ్చని ఆయన ప్రస్తావించారు. సోమశిల ఉత్తరకాలువ 14వ కిలోమీటర్‌లోపల ప్రత్యేక రెగ్యులేటర్ ఏర ఆపటు చేయాలని ప్రస్తావించారు. బొమ్మవరం పిహెచ్‌సి భవన నిర్మాణ పనులు వేగవంతం కు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పిహెచ్‌సి కి వచ్చిన డాక్టర్లు డిప్యుటేషన్‌పై వెళ్ళినవారిని వెంటనే విధుల్లో చేరాలని ఆయన కోరారు. సోమశిల నుంచి అనంతసాగరం వరకు తాత్కాలికంగా రోడ్డు రమ్మత్తులు చేపట్టాలని మంత్రికి వివరించారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని అతిథిగృహానికి దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి పేరును ఆమోదం తెలపాలని జడ్పీ చైర్మెన్ అరుణమ్మను కోరారు. రాపూరు సమావేశంలో ప్రస్తావించిన అంశాలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదేశించారు. అతిథిగృహానికి మేకపాటి గౌతంరెడ్డి పేరును జడ్పీ చైర్మెన్ అరుణమ్మ ఆమోదం తెలిపారు. సమావేశంలో మండల సమస్యలు ప్రస్తావించిన జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డికి మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.